అలంకారప్రాయంగా శుద్ధ జలకేంద్రాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల సదుపాయాలు కల్పిస్తోంది. జగనన్నా గోరుముద్ద మార్పులు చేర్పులతో పోశకాహారం అందించడం అభ్యసన సామర్థ్యంని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసేందుకు వెనుకాడటం లేదు. స్వచ్ఛమైన త్రాగునీరు కొరకు లక్షల రూపాయలతో పనులు మొదలుపెట్టి మొదటి విడుతలో నాడు నేడు పథకంలో బ్రహ్మంగారి మఠం మండలంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్యూరిఫైడ్ యూనిట్లు కొన్ని చోట్ల అలంకారప్రాయంగా మారాయి. మరమ్మత్తు పనులకు నోచుకోవడం విధిలేని పరిస్థితుల్లో కొందరు అందుబాటులో ఉన్న నీటిని తాగుతున్నారు. ఇంటి వద్ద నుండి నీటి సీసాలు తెచ్చుకుంటున్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో దాదాపు 1000మంది విధ్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. రెండు నెలల కిందట శుద్ధి జల కేంద్రం మొరాయించింది. అంతకుముందు రెండు సార్లు యూనిట్లు మొరాయించగా ప్రధానోపాధ్యాయులు కొంత సొంత నిధులతో ఖర్చు చేసి మరమ్మత్తు పనులు చేయించారు. మళ్లీ మళ్లీ సమస్యలు రావడంతో పాఠశాలలోని విధ్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పాఠశాలలో విధ్యార్థులు కుళాయి నీటిని తాగుతున్నారు. కొన్ని పాఠశాలలో కొళాయి తాగుతుఉన్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో 420మంది విధ్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాలలో 500పైగానే విధ్యార్థులు ఉన్నారు. విధ్యార్థులకు సురక్షిత మంచినీరు కొరకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. ఈ ప్యూరిఫైడ్ మిషన్ నిరుపయోగంగా ఉండటంతో ఈ విశయం అధికారుల దృష్టికి తీసుకు వెల్లిన సమస్య తీరడం లేదు. పాఠశాల యాప్‌లో యూనిట్ లీకేజ్ నిరుపయోగంగా ఉందన్నారు. ఇప్పటికైన అధికారులు పనిచేయని తాగునీటి శుద్ధి చేసే జల కేంద్రాలను ఉపయోగించి తీసుకురావాలని కాంటాక్ట్ ఏజెంట్ నిర్వాహకులు దృష్టి పెట్టాలని, సమస్యలు పరిష్కరించి పిల్లలకు శుద్ధి నీరుకావాలని విధ్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

దివాళా దిశగా ఆంధ్రప్రదేశ్ టీడీపీ

విశాలాంధ్ర -పులివెందుల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దివాళా దిశగా పయనిస్తోందని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ,ఉపాధ్యాయుల కు జీతాలు కూడా చెల్లించలేని దుర్భర ఆర్థిక వ్యవస్థకి రాష్ట్రము చేరుకుందన్నారు..రాష్ట్రం లో ఆర్థిక ఎమర్జెన్సీని విధించాలని అయన కేంద్రాన్ని కోరారు .నెల దాటి వారం ముగుస్తున్నా ఇంకా ఉద్యోగ ,ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రము వుందన్నారు. .వచ్చిన ఆదాయాన్ని ఇతర మార్గాల ద్వారా వారి ప్రయారిటీ అవసరాలకోసం మళ్లిస్తుండడం తో ఈ పరిస్థితి వచ్చిందన్నారు .గతనెలలో రాష్టానికి దాదాపు 14 వేల కోట్ల రాబడి వచ్చిందని ,అలాగే గతవారం రిజర్వ్ బ్యాంకులో రెండువేల కోట్లు ,సెక్యూరిటీస్ అమ్మకంతో 1500 కోట్లు నిధులు సమకూరాయన్నారు .అయినా జీతాలు ఇవ్వలేక పోతున్నారన్నారు .ఏ ప్రభుత్వమైనా మొదటి ప్రాధాన్యతగా ఉద్యోగులకు జీతాలు ఇస్తారని ,ప్రపంచంలో ఎక్కడైనా ఇదే జరుగుతోందన్నారు .మన రివర్స్ పాలనలో ఉద్యోగులు ఆఖరి ప్రాధాన్యత అయ్యారన్నారు .కేవలం కక్ష్య సాధింపుకోసమే వారిని వేధిస్తున్నారన్నారన్నారు .సీఎం సలహాలివ్వని 50 మంది సలహాదారులను పెట్టుకొని ,వారికి మాత్రం టంచనుగా ఒకటోతారీకు వేతనాలు ఇస్తున్నారన్నారు .మళ్లీ ఉద్యోగుల కు మంచి కాలం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు .ఉద్యోగుల జీతాలను తగ్గించుటకు కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించే కుట్ర జరుగుతోందన్నారు .ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

లోన్ యాప్స్ మాయలో పడవద్దు

విశాలాంధ్ర-కడప క్రైం : లోన్ యాప్స్ మాయలో పడి మానసిక వేదనకు గురికావద్దని పోలీసు అధి కారులు ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులువు గా అప్పు లభిస్తుందని ఫేక్ లోన్ యాప్స్ వలలో చిక్కుకోవద్దని, చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి మీ నుండి ఎక్కువ మొత్తంలో డబ్బు కట్టించే విధంగా మోసగాళు బెదిరించడం మరియు మానసిక క్షోభకు గురిచేస్తా రని, అనధికార లోన్ యాప్ ను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు మీ యొక్క కాంటాక్ట్స్, మీడియా, గ్యాలరీలకు సంబంధించి ఎటువంటి పర్మిషన్లు ఇవ్వొద్దని అన్నారు.

బీసీ గర్జన విజయవంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్సిపి తలపెట్టిన జయ హో బిసి విజయ వంత మైందని బిసి నాయకులు సమ్మెట బసవరాజ్ తెలిపారు. బుధవారం విజయవాడలోని ఇందిరా స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి బీసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 82,000 మందికి పదవులు కట్టబెట్టిన ప్రభుత్వం వైసీపీకి దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీలకు పెద్ద పీట వేయనున్నట్లు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారని అన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో బీసీలను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు ఉపముఖ్య మంత్రులు మంత్రులుగాను ఎమ్మెల్సీలు గాను వార్డు మెంబర్ నుండి కార్పొరేషన్ వరకు దాదాపు అన్ని వర్గాల వారికి పదవులు దక్కయన్నారు. బీసీలకు పెద్దఎత్తున పదవులు కట్టబెట్టిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు పాద యాత్రలో బీసీలకు ఇచ్చిన మాట వరకు చేశా నని రాబోయే రోజుల్లో మరింత ప్రాధాన్యత బీసీలకు కల్పిస్తానని ముఖ్య మంత్రి హామీ ఇచ్చినట్లు తెలి పారు. పాల్గొన్న వారిలో జంగం కార్పొరేషన్ డైరెక్టర్ పానుగంటి కృష్ణ సుబ్బరాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి మనోజ్ కుమార్ కార్పొరేటర్ మల్లికార్జున పెద్ద ఎత్తున బీసీలు పాల్గొన్నట్లు తెలిపారు.

ఆవుల వారి నిశ్చితార్థ వేడుకలో కాశిభట్ల సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : ఆవుల వారి నిశ్చితార్థ వేడుకలో తెలుగునాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశిభట్ల సాయినాథ్ శర్మ. మంగళవారం మధ్యాహ్నం, కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఆవుల వెంకట రమణయ్య కుమార్తె నిశ్చితార్థ వేడుక మైదుకూరు నగరంలోని డీఎస్ఎల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిం చిన నిశ్చితార్థ వేడుకకు హాజరైన తెలుగునాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశిభట్ల సాయినాథ్ శర్మ కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉక్కు సాధన మా లక్ష్యం

పాదయాత్ర విజయవంతం కోసం అఖిలపక్ష, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణాన్ని సాధించుకోవడమే మనందరి లక్ష్యమని అఖిలపక్ష నేతలు తీర్మానించారు. బుధవారం పోరుమామిళ్ల పట్టణంలోని విజన్ కోచింగ్ సెంటర్ లో ఈనెల 9 న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఉక్కు నిర్మాణ సాధన కోసం తలపెట్టిన పాదయాత్రను జయ ప్రదం చేయాలంటూ అఖిలపక్ష నేతలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.ప్రభాకర్ రావు,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అన్వర్ భాష, మానవ హక్కుల పరిరక్షణసభ్యులు పణిరావు,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరిపోగు రవి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లాఅధ్యక్షులు బండి ఓబులేసు, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కడప జిల్లా ప్రజల ఆశల చిరకాల కాంక్ష అయిన ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన రాళ్ళకే మిగిలి పోయిందన్నారు. ఈఉక్కు పరిశ్రమ సాధన కోసం ఈనెల 9 నుంచి 13 వరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలో చేపట్ట బోతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాయలసీమ అభివృద్ధి గురించి ఏనాడు ఆలోచించలేదని, ఫ్యాక్షన్, గ్రూప్ రాజకీయాల నుండి యువత కొంతమేరకు ఆలోచన తగ్గించుకుని ఉన్నత చదువులకు పోతున్న తరుణంలో ఈ పరిశ్రమ ఏర్పడితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మంది జీవిస్తారని అందుకే ఈ ఉక్కు పరిశ్రమ మన బిడ్డల భవిష్యత్తు మన కళ్ళ ముందరే శూన్యం చేసే పాలక ప్రభుత్వాలను నిలదీసి అడగకపోతే ,అంధకారం తప్పదన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ ఉక్కు ఉద్యమంలో భాగస్వాములై పోరాటం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ చేస్తున్న పాదయాత్రకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వీరయ్య,సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు ఫిరోజ్, చెన్నయ్య, కేశవ, జాకోబ్, ప్రసాద్, మాగిపో ప్రసాద్, ఫర్దన్, నజీర్, రమేష్, సఫా, బెల్లం బాషా, వెంకటేశ్వర్లు, షాహిదా, గురమ్మ, మానవ హక్కుల పరిరక్షణ సమితి మండల నాయకులు శ్రీను, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊట నీటికి శాశ్వత పరిస్కారం

విశాలాంధ్ర - లింగాల : చెరువులు, కుంటలు, పి బి సీ, లింగాల కుడి కాలువ ద్వారా ఊట నీటి వలన రైతు పొలాలకు నష్టం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని కడప ఎం పి అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. లింగాల మండలం ఇప్పట్ల, పెద్దకుడాలా, కామసముద్రం, వెలిదండ్ల, దొండ్లవాగు, కర్ణాపాపయా పల్లి, గ్రామాలలో బుధవారం నిపుణుల కమిటీతో కలసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2వ తేదిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి పర్యటనలో నాయకులు రైతులు ఊట నీటి వలన కలిగే నష్టాన్ని సీ ఎంజగన్ కు వివరించడంతో వెంటనే స్పందించి నిపుణుల కమిటీని పంపించారన్నారు. పంటలు సాగుచేసుకోకుండ ఊట నీటి వలన రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అని పేర్కొన్నారు.సమస్య పరిస్కారం కోసం నిపుణుల కమిటీ ప్రతిపాదనలు అందించిన వెంటనే పనులు ప్రారంభించి ఊట నీటికి శాశ్వత పరిస్కారం అందిస్తామని అవినాష్ రెడ్డి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఈ ఎన్ సీ చీఫ్ నారాయణ, హైడ్రాలాజీ చీఫ్ ఇంజనీర్ రత్నకుమార్, భూగర్భ జలశాఖ రాష్ట్ర డైరెక్టర్ సత్యారాజ్, ఓ యస్ డి అనిలకుమార్ రెడ్డి,వై కా పా నాయకుడు బాబురెడ్డి, ఎం పి డి ఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ శేషారెడ్డి పాల్గొన్నారు.

సాయుధ దళాల సేవలు వెలకట్టలేనివి

జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మొక్కవోని దీక్షతో దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సాయుధ దళాల సేవలు వెలకట్టలేనివని.. వారి సేవలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అని జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ ప్రశంసిం చారు. బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో డిఆర్వో గంగాధర గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జిల్లాలోని సైనికులు మాజీ సైనికుల కుటుంబాలకు పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారికి, వారి కుటుంబాలకు మనమందరం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. సాయుధ దళాల సంక్షేమం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎన్ సిసి విద్యార్థులు సేకరిస్తున్న పతాక నిధికి తన వంతుగా మొదటి విరాళం ఇచ్చి.. ప్రతి ఒక్కరూ తోచిన విరాళమిచ్చి.. దేశభక్తిని చాటుకోవాలని డిఆర్వో పిలుపునిచ్చారు.విరాళాలు అందించాలనుకునే వారు సంచాలకులు, సైనిక సంక్షేమ శాఖ ఆంధ్ర ప్రదేశ్, మొగల్రాజపురం, విజయవాడ వారి చిరునామాకు డిడి రూపంలో గాని పంపవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కడప ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. అధికారి నీలయ్య, మాజీ సైనికులు, పలు కళాశాలలకు చెందిన ఎన్ సిసి క్యాడెట్స్, బెటాలియన్ ఎన్ సిసి సర్వీస్ పర్సనల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్న వైసీపీ

మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : రాష్ట్రప్రభుత్వం బీసీలపై కపట ప్రేమ చూపిస్తోందని రాష్ట్ర మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం ఆయన ఒంటిమిట్ట కోదండరామాలయానికి వచ్చారు. ఆయన కోదండరామున్ని దర్శించుకున్నారు. ముందుగా టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పెద్ద ఎత్తున మూలవిరాట్‌కు పూజలు చేసి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంత రం మాజీమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై కపట ప్రేమ చూపిస్తూ ఒక్క కార్పొరేషన్‌లో కూడా నిధులు లేకుండా పేరుకే ఇస్తామంటూ మాయ మాటలు చెబుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం ఒక సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యత ఇచ్చి ముగ్గురు నలుగురు నేతలకు రాష్ట్రాన్ని దోచుకునే అధికారాన్ని అప్పజెప్పిం దని ఇది జగన్‌రెడ్డి నియంతృత్వధోరణికి నిదర్శనమని రాబోవు ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడతారన్నా రు. తిరిగి టీడీపీ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తారని జోష్యం చెప్పారు. కార్పొరేషన్‌ల పేరు చెప్పి అందులో నిధులు లేకుండా మోసం చేస్తు న్నారన్నారు. బీసీలపై ఎంతో మందిపై కేసులు నమోదు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కు తుందన్నారు. నిన్న మొన్న రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై దాడి అందుకు నిదర్శనమన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నా రు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నేతలు ఎస్‌వి రమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, పార్లమెం టు వాణిజ్య విభాగం నాయకులు ఆంజనేయులురెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మ, బాపయ్య, చౌడయ్య, అయ్యవారు, శీను, మోదగల హరి పాల్గొన్నారు.

శివాలయం భూమిపూజలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మాసాపేటలో శివాలయం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసిప్రసాద్ బాబు పాల్గొని పూజ చేసి నిర్మాణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, సుగవాసివిద్యాధర్,కోలా అయవారయ్య,రాయుడు,కుప్పాల కిషోర్,మన్నేరు రాజా,కొట్టే శేఖర్, సుగవాసి మురళి,నార్జాల సుబ్రమణ్యం, ప్రసాద్,మేకల పరమేష్,కదిరి రామమూర్తి, సుగవాసి బలరాం,కిరణ్,సంపత్ శీనా పాల్గొన్నారు

సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలి : డీస్పీ నాగరాజు

విశాలాంధ్ర - మైలవరం : సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జమ్మలమడుగు డియస్పి నాగరాజు తెలిపారు.జిల్లా ఎస్పీ అన్బు రాజన్ ఆదేశాల మేరకు తనిఖీలో భాగంగా బుధవారం ఉదయం మండల పరిధిలోని తలమంచిపట్నం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతు గ్రామాలలో ఘర్షణలు జరిగే సమాచారాన్ని ముందుగానే తెలుసుకోవాలని అప్పుడే ఘర్షణలు జరగకుండా నిరోధించవచ్చని అన్నారు. గ్రామ పోలీస్ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి ని గ్రామాలలోజరిగే అసాంఘిక కార్యకలాపాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లోని పలు కేసుల గురించి సబ్ ఇన్స్పెక్టర్ ను అడిగి, తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు . అనంతరం స్టేషన్ పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట కొండారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పీలేరు: సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరా నికి విశేష స్పందన లభించింది. బుధవారం పీలేరు పట్టణం, కడప రోడ్డులోని భాస్కర నేత్రాలయ మరియు హాస్పిటల్ వారు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భాస్కర నేత్రాలయ మరియు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సురేష్, ఆప్తోమెట్రిస్ట్ షౌకత్ అలీ బాష సుమారు వంద మంది కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు చేశారు. కంటి చూపు సమస్యల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగిన సూచనలు, సలహాలతో పాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాధురి, సోనీ తదితర సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంధ్య అదూరి, చంద్రబాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివరామి రెడ్డి, ఎన్.సి.సి ఆఫీసర్ డాక్టర్ ఎం. వెంకట్రమణయ్య, అధ్యాపకులు డాక్టర్ జి. రమేష్, డాక్టర్ కె. రజని, రామకృష్ణ, రామచంద్రయ్య, డాక్టర్ శేఖర్, డాక్టర్ రమేష్, చంద్ర బాబు, డాక్టర్ ఎల్. నారాయణస్వామి, నాన్ టీచింగ్ సిబ్బంది భూపతి రెడ్డి, శివ కవి, ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి వాలంటీర్లు, పాల్గొన్నారు.

బిడ్డలకు నిప్పంటిచి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తల్లి

కర్ణాటక రాష్ట్రంలో వెలుగులోకి ఘటన..

విశాలాంధ్ర - మదనపల్లి: నియోజకవర్గంలోని రామసముద్రం మండలానికి చెందిన ఓ మహిళ బుధవారం కర్ణాటక రాష్ట్రంలో తన ఇద్దరు బిడ్డలకు నిప్పంటించి తాను కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోవడానికి ఎత్నించిన ఘటన వెలుగులోకి రావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పేగుతెంచుకు పుట్టిన బిడ్డలకు నిప్పంటించి తాను కూడా ఆత్మ హత్య చేసుకుని చని పోవాలనుకున్న అమానవీయ ఘటన కర్ణాటక రాష్ట్రంలో జరిగిందని రామసముద్రం పోలీసులు తెలిపారు. ఈ దురాగతానికి ఒడిగట్టిన కాసాయి తల్లికి ఏం కష్టమొచ్చిందో ఏమో కఠినమైన నిర్ణయం తీసుకుంది. ఇద్దరు ఆడ బిడ్డలకు నిప్పటించిన తల్లి కళ్ళ ముందే కాలిపోతుంటే చూస్తూ ఉండిపోయిందే తప్ప కాపాడలేని నిస్సహాయరాలుగా మారింది ఆ తల్లి. తాను కూడా మంటల్లో దూకి చనిపోవాలనుకునే లోపే చుట్టు పక్కల వారు ఆమెను కాపాడారు. మృత్యువుతో పోరాడుతున్న పసిపాపను ఆస్పత్రికి, మరో పాప మృతదేహాన్ని ఆస్పత్రిలోని మార్చురీకి పోలీసులు తరలించారు. గుండెలు పిండేసే ఈ విషాదకర ఘటనకు వడిగట్టిన మహిళది రామసముద్రం మండలం, ఉలపాడు పంచాయతీ, బుసాని కురప్పల్లి గ్రామానికి చెందిన బుసన్న గారి శంకరప్ప లలితమ్మల కూతురు జ్యోతి అని పోలీసులు నిర్ధారించారు. కులాంతర వివాహం చేసుకుని సంసారాన్ని కష్టాల కడలిలో కొనసాగించలేక ఈమె బిడ్డలతో పాటు చనిపోవాలని కఠిన నిర్ణయం తీసుకుంది. ముందుగా తన ఇద్దరు కుమార్తెలకు నిప్పంటించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని పోలీసులు చెబుతున్నారు.

జూదరుల అరెస్ట్

విశాలాంధ్ర-కలికిరి : పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ లోకేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు కలికిరి పట్టణం ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఆకులగుట్ట వద్ద పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడు తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.10,640 నగదు స్వాధీనం చేసుకున్నారు. దాడులలో ఏఎస్ఐ మధుసూదనాచారి, హెచ్సీ మనోహర్, పీసీ అమరనాథ్, హెూంగార్డులు రఫీ, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

రాయపాటి బాలయ్యకు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ పరిశోధన విద్యార్థి రాయపాటి బాలయ్య కు వైవీయూ డాక్టరేట్ ను ప్రకటించింది. ఈయన ఆంగ్ల శాఖ సహ ఆచార్యులు డాక్టర్ ఆర్వీ జిల్లెల్ల మెర్సీ విజేత పర్యవేక్షణలో " మార్లోన్ జేమ్స్ యొక్క ఎంపిక నవలల నేపథ్య అధ్యయనం 'ద థిమాటిక్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ మార్లోన్ జేమ్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. వైవీయు వీసీ ఆచార్య ఎం. సూర్యకళావతి ఆదేశాల మేరకు నియమితులైన నిపుణుల బృందం రాయపాటి బాలయ్య రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ నిర్ధరించారు.రాయపాటి బాలయ్య ని డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) అవార్డుకు అర్హులుగా ప్రకటిం చడానికి ఉపకులపతి అనుమతి ఇచ్చారు. ఈ మేరకు రాయపాటి బాలయ్యకి సంబధించి డాక్టరేట్ ప్రొసీడింగ్స్ ను వైవీ యూ పరీక్షల నిర్వహణ అధికారి డా. ఎన్. ఈశ్వర రెడ్డి జారీ చేశారు.

ఆకట్టుకున్న భజన పోటీలు

విశాలాంధ్ర-రాజుపాళెం : హనుమత్ వ్రతాన్ని పురస్కరించుకుని రాజుపాళెం మండలంలోని వెల్లాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తాళభజన పోటీలు ఆకట్టుకున్నాయి. సోమవారం రాత్రి ప్రారంభమై, మంగళవారం ఉదయం 11 గంటలకు ముగిశాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే గాక చుట్టుపక్కల జిల్లాలు, మండలాల్లోని వారు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పోటీల్లో 43 భజన బృందాలు పాల్గొన్నాయి. వైఎ స్సార్ జిల్లా ఎర్రగుంట్లలోని మహాత్మానగర్ రామ చంద్ర భజన బృందం, అనంతపురం జిల్లా నార్పల మండలం దుగ్గుమర్రి పెద్దమ్మ భజన సంఘాలు ప్రథమ స్థానంలో నిలిచాయి. ఒక్కో బృందానికి రూ.17,500 చొప్పున రూ.35 వేలు అందించారు. మూడు, నాలుగో బహుమతులుగా అనంతపురం జిల్లాలోని సీతారామ భజన బృందం, కూచివారిపల్లె లక్ష్మీనరసింహ భజన బృదాలకు ఒక్కొక్క బృందా నికి రూ.11 వేలు చొప్పున రూ.22 వేలు అందించారు.

కాశిరెడ్డినాయన ఆరాధన మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-వీరపునాయునిపల్లె : ఈనెల 8వ తేదీన మండలంలోని ఎన్. పాలగిరి క్రాస్ వద్ద వెలసిన కాశిరెడ్డినాయన 27వ ఆరాధన మహోత్సవానికి ఆలయ నిర్వా హకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలు పందిళ్లు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 5 గంటల నుంచి ఆలయంలోని మూల మూర్తికి ప్రత్యేక అభిషేకాలు, అర్చ నలు, సాయంత్రం 6 గంటలకు చిన్నారులచే సాం స్కృతిక కార్యక్రమాలు, కోలాటం, రాత్రి 9 గంటలకు కాశిరెడ్డి నాయన గ్రామోత్సవం, 10 గంటలకు సత్యహరిచ్చంద్ర నాటకం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-చాపాడు: మండలంలోని లక్ష్మీపేటలోని ప్రాథ మిక పాఠశాలలో ఫార్మేటివ్ అసెస్మెంటు-2 పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు మండల విద్యాధికారి రవిశంకర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ నెల 2, 3 తేదీలలో 1, 2 తరగతుల విద్యార్థులకు ఎఫ్ఎ-2 పరీ క్షలు నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ కమిష నర్ ప్రవీణ్ ప్రకాశ్ ఆదేశాల మేరకు ఎఫ్ఎ-2 పరీక్షలలో రెండు తరగతుల్లో ప్రథమ, ద్వి తీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి రవిశంకర్ చేతుల మీదుగా ప్రశంసా ప్రతం, బహుమతులు ప్రదానం చేసినట్లు హెడ్ టీచర్ జవహర్ మున్సీర్ తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతి భను వెలికితీసేందుకు ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని ఎంఈఓ తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఖాజీపేట : ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని స్థానిక ప్రభుత్వ సామా జిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరీముల్లా అన్నారు. మంగళవారం ఆస్పత్రిలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ లఘునాటికల ప్రద ర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో పాటలు, వీధి నాటికల ద్వారా ఎయిడ్స్పై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ పి.నారాయణరెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సీఈఆర్టీ ప్రాజెక్టు మేనే జర్ నరేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ వెంక ట్రామిరెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనకు బస్సు ప్రారంభం

విశాలాంధ్ర-సింహాద్రిపురం : విజయవాడలో జరిగే వైఎస్సార్ సీపీ బీసీ మహాసభ గర్జనకు సింహాద్రిపురం మండల కేంద్రం నుంచి వైఎస్సార్సీపీ బీసీ నాయకులు, కార్యకర్తలు వెళ్లే బస్సును సింహాద్రిపురం మార్కెట్ యార్డు చైర్మన్ వి.రామ్మోహన్‌రెడ్డి మంగళవారం రాత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయ కులు ప్రసాదొడ్డి, శ్రీనివాసులరెడ్డి, మండల బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేకు సహకరించాలి

విశాలాంధ్ర-గోపవరం : వైఎస్సార్ జగనన్న భూ హక్కు - భూ రక్ష పథకం ద్వారా నిర్వహించే రీ సర్వేకు రైతులు సహకరించాలని రెవెన్యూ అధికారులు పేర్కొ న్నారు. కాలువపల్లె పంచాయతీ లక్కవారిపల్లెలో భూ రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ దీర్ఘకా లికంగా ఉన్న భూ సమస్యలకు రీసర్వే ద్వారా ష్కారం లభించనున్నట్లు వారు తెలిపారు. మొదటి విడతలో కాలువపల్లె రెవెన్యూ పొలంలో సర్వే పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం లక్కవారిపల్లె రెవెన్యూ పొలంలో రీ సర్వే చేపట్టబోతున్నట్లు వారు తెలిపారు. ఇందుకోసం రైతులందరూ సహకరించాలని కోరారు. మండల వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వే అనంతరం రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ జరుగుతుందన్నారు. గ్రామసభలో రీసర్వే మండల డిప్యూటీ తహసీల్దారు మోహన్ రాజు, సర్వేయర్ జోసెఫ్, ఈఓపీఆర్డీ హసీనా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కుప్పాల శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-చాపాడు: యువతీ యువకులందరూ ఓటు నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ సుభాని పేర్కొన్నారు. స్థానిక చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ) కాలేజీలో మంగళవారం ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. తమ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు విలువ, నమోదు పై రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించటం పట్ల కళాశాల కరస్పాండెంట్ డా.వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ డా.జీ.శ్రీనివాసులరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

త్వరలో జాంబవంతుని విగ్రహం ఏర్పాటు
టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట రామాలయ పరిసర ప్రాంతాల్లోజాంబవంతుని విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం అన్నారు. బుధవారం ఒంటిమిట్టలో రామాలయ కల్యాణవేదిక పనులను పరిశీలించారు. ఒంటిమిట్ట రామాలయంలో రామలక్ష్మణ సీతాదేవి విగ్రహాలను జాంబవంతుడు ప్రతిష్ట చేశారని అందుకు జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేయా లని సంకల్పించింది. అం దుకు అను గుణంగా ఈకల్యాణ వేదిక వద్ద జాంబవంతుని విగ్రహం పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే జనవరి 1వ తేదీన రామాలయానికి భక్తులు ఎక్కువగా వస్తారని వైకుంఠ ఏకాదశిరోజున కూడా భక్తుల రద్దీ ఎక్కువవుతుందని భక్తుల సౌకర్యం కోసం క్యూ లైన్లు ఏర్పాటు చేసి దర్శన సమయాన్ని పెంచాలని సలహా ఇచ్చారు. భక్తులకు ప్రసాదాలు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే కల్యాణ వేదిక వద్ద వివాహాలు చేసుకునేం దుకు కూడా త్వరలో అనుమతి ఇస్తామని ఆ పనులన్నీ సిద్ధమయ్యాయన్నారు. రాజంపేట అన్నమయ్య విగ్రహం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పనుల గురించి అధికా రులతో చర్చించారు. జనవరి నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అలాగే ఉద్యానవనాలు పచ్చదనాన్ని పెంపొం దించాలన్నారు. త్వరలో ఒంటిమిట్ట రామాలయంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, సుమతి, సూపరింటెండెంట్ వెంకటేషమ య్య, ఇన్‌స్పెక్టర్ ధనుంజయులు, భద్రతా సిబ్బంది గంగులయ్య పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతానికి సీపీఐ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శిణ ఎల్.నాగసుబ్బారెడ్డి, ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ ప్రారంభించారు. పోలీసులు బైక్ ర్యాలీని అడ్డుకొని ఏఐటీయూసీ నాయకులు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి అనంతరం విడుదల చేశారు. "కడప ఉక్కు ఆంధ్రుల హక్కు" అని ఏఐటీయూసీ నాయకులు నినదించారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని సిపిఐ చేపట్టిన పాదయాత్ర జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుక బడిన రాయలసీమ ప్రాంతమైన కడపలో 2007లో నాటి సీఎం వైయస్ రాజశేఖర రెడ్డి, ఉక్కు పరిశ్రమర్పాటుకు శంకుస్థాపన చేశారని, 2019 ఎన్నికల ముందు అప్పటి సీఎం చంద్రబాబు కూడా శంకుస్థాపన చేశారని, తండ్రి ఆశయాన్ని సాధించేది నేనే అని జగన్ మోహన్ రెడ్డి ముచ్చటగా మూడోసారీ శంకుస్థాపన చేశారు. ఇప్పటికైనా సీఎం జగన్ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ సొంత జిల్లా ప్రజలకు మాట ఇచ్చి తప్పారన్నారు. ఇన్ని శంకుస్థాపనలు చేసినా కడపలో ఉక్కు పరిశ్రమ లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో ఎటువంటి పురోగతి లేదన్నారు. డిసెంబర్ 9 నుంచి 13వ తారీకు వరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆధ్వర్యంలో పాదయాత్ర ను జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ కెసిబాదుల్లా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి, ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షుడు పిచ్చినేని సుబ్బారాయుడు, ఏఐటీయూ సీ కడప నగర నాయకులు ఆర్ బాబు, భీమరాజు, హుస్సేన్, తారక రామారావు, సుబ్బరాయుడు, మల్లికార్జున, నాగిరెడ్డి, హనుమంతు, సిపిఐ నగర నాయకులు మనోహర్ రెడ్డి,మునెయ్య, మైనుద్దీన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల : కడప నగరంలోని కడప కోర్టు దగ్గర న్యాయవాదులు ఆధ్వర్యంలో కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాలని సిపిఐ తలపెట్టిన పాదయాత్రకు మద్దతుగా కరపత్రాలు విడుదల చేశారు. సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ (ఐఎల్) రాష్ట్ర నాయకులు సి సుబ్రహ్మణ్యం. జిల్లా నాయకులు రామ కొండయ్య. టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు జి శివ శంకర్ రెడ్డి. బార్ అసోసియేషన్ కార్యదర్శి కెనిడి. మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్ సొంత జిల్లా ప్రజలకు మాట ఇచ్చి తప్పారన్నారు. ఇన్ని శంకుస్థాపనలు చేసినా కడపలో ఉక్కు పరిశ్రమ లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో ఎటువంటి పురోగతి లేదన్నారు. పాదయాత్ర కు న్యాయవా దులు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగ సుబ్బారెడ్డి. వెంకటశివ. చంద్రమోహన్. రాజగోపాల్ రెడ్డి. మైసూరా రెడ్డి. ధర్మ కుమార్. అశోక్ రెడ్డి. గంగాధర్. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున.తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులకు ధన్యవాదాలు

విశాలాంధ్ర- కొండాపురం: కరోనా కారణంగా కొండాపురం రైల్వేస్టేషన్ నందు ఆగిపో యిన రైళ్ల నిలు పుదల ఎన్నో రోజుల తరువాత ఎన్నో నిరసనలు, ఆందోళనలు తరువాత బుధవారం నుండి విజయవాడ నుండి ధర్మవరం వెల్లే రైలు ఆపడానికి రైల్వే అధిఆకరులు నిర్ణయం తీసుకోవడంతో బుధవారం ఉదయం 7:15నిమిషాలకు రైలు కొండాపురం రైల్వేస్టేషన్‌కి చేరుకోవడంతో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని పూజలు చేశారు. ఇందుకు సహకారం అందచేసిన రైల్వే అధికారులకు, ప్రజలకు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అఖిలపక్షం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా దీంతో పాటుగా హైదరాబాద్, చైన్నై కి వెల్లే ఇంకో రెండు రైళ్లు ఆపాలని చాలా రోజులుగా కోరుతున్నామని వాటిని కూడ ఆపాలని కోరారు. ప్రజలు కూడ రైల్వేలో ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా టికెట్ కొనుగోలు చేయాలని దీంతో మరి కొన్ని రైళ్లు ఆపడానికి అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, తెలుగుదేశం నాయకులు గోరుశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కె.జయశంకర్ కళాజాత బృందం బ్రహ్మంగారి మఠం బస్టాండ్ వద్ద ఆధునిక కళాజాత వీధినాటకం ద్వారా హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహణ కల్పించారు. హెచ్ఐవీ నాలుగు మార్గాల త్వారానే వస్తుందని, సురక్షితం కాని లైంగిక సంబంధాలు, కలుషిత రక్తాలు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి బిడ్డకు సురక్షితం కానటు వంటి బ్లేడ్లు, సిరంజీలు ద్వారా సోకే అవకాశం ఉందని అన్నారు. ఇక ఏ రకంగాను హెచ్ఐవీ ఒకరి నుంచి ఒకరికి సోకదు అని అన్నారు. అలాగే హెచ్ఐవీ పైన అనుమానం కలిగిన వ్యక్తుల కోసం టోల్ ఫ్రి నెంబర్ 1097ను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఇది అన్ని భాషల్లో పనిచేస్తుందని అన్నారు. హెచ్ఐవీ బాధితుల కోసం భారత ప్రభుత్వం హెచ్ఐవీ యాక్ట్ చట్టం 2017ను ప్రవేశపెట్టారని అన్నారు. కళాశాల బృందం అవగాహణ పాటల ద్వారా, నాటికల ద్వారా ఇంద్రజాల, మహేంద్రజాలం ద్వారా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాజాత బృంతం కె.జయశంకర్, సుధాకర్, రాఘవేంద్రబాబు, ఈశ్వరయ్య, స్కీం వర్కర్స్ రమణ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీయే
కాంగ్రెస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ పీఎమ్‌డి నజీర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ పీఎమ్‌డీ నజీర్‌ఆహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీల కోట్ల కోసం వైకాపా, టీడీపీ పార్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయన్నారు. మొసలి కన్నీరు కారుస్తున్నాయి అని అన్నారు. టీడీపీ, వైకాపా పార్టీలు పుట్టక ముందే 1970లోనే కాంగ్రెస్ పార్టీ బీసీలకు విద్యా, ఉద్యోగాలలో 25శాతం రిజర్వేషన్లు కల్పించిందని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుట్టముందే 1993వ సంవత్సరంలోనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించిందని అన్నారు. వైకాపా పుట్టకముందే 2008వ సంవత్సరంలోనే కాంగ్రెస్ పార్టీ బీసీ విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే నిర్వహిస్తున్న జయహో బీసీ సభలోనే ముఖ్యమంత్రి పదరి లేక వైకాపా అధ్యక్ష పదవుల్లో ఒకదానిని బీసీలకు ప్రకటించాలని డిమాండ్‌చేశారు.

సీపీఐ పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కమలాపురం : ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలంటూ కమలాపురం పట్టణంలో సిపిఐ నేతలు విస్తృత ప్రచారం హాజరు కానున్న సిపిఐ జాతీయ మరియు రాష్ట్ర నేతలు తొమ్మిదవ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలంటూ కమలాపురం పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాల పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ పాదయాత్ర కన్నెతీర్థం నుండి జమ్మలమడుగు ప్రొద్దుటూరు మైదుకూరు చెన్నూ రు మీదుగా కడప కలెక్టర్ కార్యాలయంకు చేరుతుందని ఐదు రోజులు ఈ పాద యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా లాయర్లను మద్దతు కోరడం జరిగింది. సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిలు కొమ్మది ఈశ్వరయ్య నాగేశ్వరరావు ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజీవ్ లు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ వచ్చేంతవరకు తాము ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు.. కడప జిల్లా నిరుద్యోగుల ఆశాదీపం ఉక్కు పరిశ్రమని అన్నారు.. ఈ పాదయాత్రకు రాష్ట్ర నేతలు రామకృష్ణ, ఓబులేసు, ఈశ్వరయ్యలు నాయకత్వం వహిస్తున్నారని జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఐ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ బినయ్ విశ్వం, సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ హాజరవుతున్నారని తెలిపారు. 13వ తేదీన కడప నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు.. ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామన్నారు.

వీరశివారెడ్డితో సాయినాథ్ శర్మ భేటీ

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం మాజీ శాసనసభ్యుడు గండ్లూరు వీరశివారెడ్డితొ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగునాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ బుధవారం సాయంత్రం భేటీ అయ్యారు. వీరశివారెడ్డికి స్వల్ప అనారోగ్యా కారణంగా హైదరాబాద్ లో చికిత్స తీసుకోని ప్రొద్దుటూరు లోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా సాయినాథ్ శర్మ ఆయనను కలిసి మాట్లాడుతూ నియోజక వర్గ రాజకీయ సమీకరణల విషయమై కూడా చర్చించినట్లు సమాచారం. దేవుడి దయతో త్వరగా కోలుకుని కమలాపురం రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలని సాయినాథ్ శర్మ ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దచెప్పలి ఎంపిటిసి నాగరాజ ఆచారి మాజీ సర్పంచ్ సుధాకర్ మైనారిటి నాయకుడు చింతకుంట మహమ్మద్ రఫీ గుండం వెంకటేశ్వరరెడ్డి ఎన్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులోని కెఓఆర్ కాలనీ లో ఉన్న గాడి భాస్కర్ ఇంట్లో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని గురుస్వామి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణలతో ఆ ప్రాంతమంతా మారు మోగింది. వచ్చిన గురుస్వాములకు దృశ్యాలు వాళ్లతో సత్కరించారు.

వాజ్‌పేయ్ నగర్‌లో నేడు శిథిలాల తొలగింపు: ఆర్డీఓ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వాజ్‌పేయ్ నగర్‌లో నేటి నుండి శిధిలాలు తొలగిస్తున్నట్లు ఆర్డీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిధి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ అక్రమణలు కూల్చడం జరిగిందన్నారు. గురువారం నుండి శిధిలాలను తొలగిస్తు న్నట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నజీర్‌ఆహ్మద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు రూరల్ : వైయస్ఆర్ కడపజిల్లా జమ్మలమడుగు మండలంలోని సున్నపురాళ్ల పల్లె దగ్గర బుధవారం ఉదయం 11 గంటల సమయంలో మైలవరం దక్షిణ కాలువలోకి ఫ్లై యాష్ లారీ దూసుకెళ్లింది. మైలవరం మండలంలోని దాల్మియా నుండి ఎర్రగుంట్ల మండలం రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకి బుడిదా కోసం వెళుతుండగా సున్నపురాళ్ల పల్లె దగ్గర కాలువ వంతెన పై ఏర్పడిన గుంతను తప్పించబోయి లారీ అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ఈ మార్గం గుండా ప్రముఖ పుణ్యక్షేత్రం కన్యతీర్థం మరియు ఆర్టీపీపీ కి ప్రజలు మరిము కార్మికులు అనేక మంది ప్రయాణం చేస్తుంటారు. రాత్రి వేళల్లో ప్రయాణం చాలా ప్రమాదకరంగా ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి మైలవరం దక్షిణ కాలువ వంతెన పై ఏర్పడిన గుంతను పూడ్చి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు,వాహనదారులు కోరుతున్నారు.

శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి లక్ష విభూది అర్చన

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు పట్టణములో నాగులకట్ట వీధిలోని శ్రీజ్ఞానలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణ ములో వెలసియున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం దగ్గర బుధవారం ఉదయం 8.30 గంటలకు లక్ష విభూది అర్చన కార్యక్రమం ప్రజలు, అయ్యప్ప భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ లక్ష విభూది అర్చన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం లో భక్తులు ,ప్రజలు పాల్గొన్నారు.

స్మశానంలో కంపచెట్ల తొలగింపు

విశాలాంధ్ర - చెన్నూరు : పాలకులు అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించు కోక పోవడంతో స్థానిక యువకులు ముందుకు వచ్చి సొంత నిధులతో స్మశానంలోని కంపచెట్లను తొలగించడం జరిగిందని ఆటో బాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారి లో పెన్నా నది బ్రిడ్జి పక్కనే ఉన్న స్మశాన వాటికలో కంపచెట్లతో నిండి ఉంది. ఎవరైనా మరణించినట్లయితే అక్కడ పూడ్చా లన్న, అక్కడికి తీసుకువెళ్లాలన్నా నరకయాతనగా ఉండేదని పేర్కొన్నారు. అయితే పాలకులకు అధికారులకు ఎంత మొరపెట్టుకున్నా ఫలితం లేదని అందుకే లక్ష్మీ నగర్ లోని సుబ్బరాజు, లోమడ వెంకటసుబ్బారెడ్డి లు చేసిన పదివేల రూపాయల సాయంతో స్మశానంలోని కంపచెట్లను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ స్మశానం లోకి లక్ష్మీ నగర్, అరుంధతి నగర్, శ్రీరామ్ నగర్, సరస్వతీ నగర్, కొత్త గాంధీ నగర్, రాజుల కాలనీ,బుడ్డాయ పల్లె తదితర ప్రాంతాల వారు మరణించినట్లయితే ఈ స్మశానం లోనే పూడ్చటం జరుగుతుంది. స్థానికులు ప్రజా ప్రతినిధులకు ఎంత చెప్పినా ఆనిధులు వస్తాయి ఈ నిధులు వస్తే చేస్తామని కాలయాపన చేస్తున్నరె తప్ప పనులు చేపట్టడం లేదని పేర్కొన్నారు. బుధవారం జెసిబి తో స్మశాన మొత్తం శుభ్రం చేయటం జరిగిందని దాదాపు 8 గంటల సమయం పట్టిందని తెలిపారు. స్మశానం మొత్తం పిచ్చి మొక్కను కంపచెట్లను, తొలగించడం జరిగిందని పేర్కొన్నారు.

విద్యార్థులకు మెడల్స్ బహూకరించిన అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బెంగళూరు ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ లో ఈనెల 3, 4, వ తారీకుల్లో నేషనల్ టైక్వాండో పోటీల్లో సత్తా చాటి విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కడప నియోజకవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ మెడల్స్‌ను అందజేశారు. యశ్వంతపూర్ కబడ్డీ స్టేడియంలో టైక్వాండో మాస్టర్స్ సిపి పెంచలయ్య, వైఫా రవికుమార్ ఆధ్వర్యంలో ఈ టైక్వాండో పోటీలు జరిగాయి. దాదాపు నాలుగు రాష్ట్రాలు కర్ణాటక తమిళనాడు కేరళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి దాదాపు 700 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కడప నుంచి మాస్టర్ షేక్ షంషేర్ వద్ద శిక్షణ తీసుకున్న 11 మంది విద్యార్థిని విద్యార్థులకు కట్టాస్ ఫైట్ గోల్డ్, సిల్వర్ మెడల్స్ లభించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

9వతేదీ లోపు ఓటరు నమెదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా బుధవారం కడప నగ రం నందు గుడ్ మా ర్నిం గ్ వాక్, తెలు గు గంగ, ఈపీఎఫ్ ఆఫీస్, ఎల్ఐసి, యూనియన్ బ్యాంక్, ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల నందు విస్తృత ప్రచారం చేపట్టి ప్రథమ ప్రాధాన్యత ఓటు అభ్యర్థిస్తున్న వైసీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి వారి వెంట వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు, నాయ కులు, ప్రభుత్వ ఇతర సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమాను లు పాల్గొన్నారు. ప్రచారంలో వారు మాట్లాడుతూ ఎవరైనా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోని యెడల లేదా సరైన వివరాలు లేకపోయిన కారణం తో తమ యొక్క పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు తిరస్కరణ కాబడిన యెడల తిరిగి ఈనెల డిసెంబర్ 9 ఆఖరు తేది వరకు మాత్రమే పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవచ్చుని కావున త్వరపడండి అని అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు.

ప్రమాణ స్వీకారానికి తరలిరండి
కాంగ్రెస్ శ్రేణులకు వేలూరు పిలుపు

విశాలాంధ్ర - పులివెందుల : ఈనెల 9వ తేదీన విజయవాడ బెంజి సర్కిల్ సమీపంలో గల వేదిక కళ్యాణ మండపంలో పీసీసీ నూతన అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారం చేయ నున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలంటూ ఆ పార్టీ రాష్ట్ర అధిక ప్రతినిధి మరియు పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి వేలూరు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా రుద్రరాజును అధిష్టానం నియమించిందన్నారు రానున్న ఎన్నికలు అలాగే భవిష్యత్తు పరిణామాలను దృష్టిలో ఉంచుకుని అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం మాకు శిరోధర్యమే అన్నారు. గిడుగు నేత్రత్వంలో కాంగ్రెస్ కు పూర్వపు రోజులు తీసుకొచ్చేందుకు తమ వంతు గట్టిగా కృషి చేస్తామ న్నారు. ఈ క్రమంలో గిడుగు ప్రమాణ స్వీకారాన్ని తాము మనస్ఫూర్తిగా స్వాగతిం చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గిడుగు రుద్రరాజు తోపాటు ఏఐ సిసి ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ చైర్మన్ పల్లంరాజు, క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ హర్ష కుమార్, మీడియా కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు గా మస్తాన్ వలి,జంగా గౌతం, సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేస్తున్నారన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పెండింగ్ సమస్యలపై ఎస్టీయు ధర్నా
సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే!

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిరంకుశ వైఖరి మారకపోతే ఉద్యమం చేపట్టక తప్పదని ఎస్టీయు రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొ న్నారు. ఎస్టీయు ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయకుండా చర్చల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. మనకంటే బడ్జెట్ తక్కువగా ఉన్న ఛత్తీస్ఘడ్, రాజస్థాన్,పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలు సిపియస్‌ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తుంటే, మన ప్రభుత్వం మాత్రం కాకి లెక్కలతో సాధ్యం కాదని చెప్పడం సమంజసంగా లేదన్నారు.ఓపియస్ తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదన్నారు. బోధనకు అడ్డంకిగా మారిన బోధనేతర పనులను తప్పించండి మహాప్రభో అంటే ఐదేళ్లు, పదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికలు, జనగణన విధుల నుండి తప్పించి, ప్రతిరోజూ నిర్వహిస్తున్న బోధనేతర పనులైన నాడు నేడు, మధ్యాహ్నభోజనం, టాయిలెట్లు, జెవికె తదితద వాటి నిర్వహణ, యాప్‌ల అప్‌లోడింగ్ లాంటి బోధనేతర కార్యక్రమాల విషయంలో పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర నాయకులు గురుకుమార్, ఇలియాస్ భాష లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి.ఎలు, పి.ఆర్.సి, డిఎ బకాయిలను చెల్లించాలని, సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై సంఘాలు మాట్లాడితే విద్యాశాఖా మంత్రి కాళ్లు పట్టుకునైనా పనులు చేయించుకోవాలి అని చెప్పడం నిరంకుశత్వ ధోరణికి నిదర్శనమన్నారు. మంత్రి వెంటనే తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తదనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారికి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు దాదాపీర్, నరసింహారెడ్డి, సంగమేశ్వరరెడ్డి, ఐటా నాయకులు నజీర్ భాష, పిఇటి అసోషియేషన్ నాయకులు రమేష్ యాదవ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, రాష్ట్ర కన్వీనర్లు రవిశంకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రశేఖర్, సనావుల్లా, జిల్లా ఆర్థిక కార్యదర్శి మహబూబ్ భాష, జిల్లా నాయకులు శివారెడ్డి, విజయభాస్కర్, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమస్ రెడ్డి చిత్త దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్. ప్రసాద్రెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డిలు బద్వేలు మండలం నందిపల్లెలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత పేద పిల్లలకు కొంత చేయూతనివ్వాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ స్వప్న తదితర సిస్టర్లు ఉపాధ్యాయినులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగం పెనుప్రమాదం

విశాలాంధ్ర-కాశినాయన : ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగించి నిర్లక్ష్యంగా పారవేయడం పర్యావరణానికి పెను ప్రమాదమని సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి అన్నారు.కాశినాయన మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పరిమళ జ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు ఉపయోగించి వాటిని నిర్లక్ష్యంగా పారవేయడం వలన అవి డ్రైనేజీ కాలువలలో చేరి మురుగు నీటిని నిలిపి వేస్తాయన్నారు.ప్లాస్టిక్ కవర్లను కాల్చడం వలన వచ్చే పొగను పీల్చితే దగ్గు,ఆయాసం,ఆస్తమా వంటి జబ్బులు వస్తాయన్నారు.ప్లాస్టిక్ కవర్లలో మిగిలియున్న ఆహారపదార్థము లను కవర్ల తో సహా తిని ఆవులు,మేకలు తదితర జంతువులు చనిపోతున్నాయని పరిమళ జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు.ప్లాస్టిక్ గ్లాసులలో వేడి వేడి కాఫీ,టీ తాగితే వాటిలోని విషరసాయనాలు శరీరంలోనికి వెళ్ళి రోగాలు కలిగిస్తాయన్నారు.ప్లాస్టిక్ కవర్లకు బదులు వస్త్ర సంచులు,జ్యూట్ బ్యాగులు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

మిట్స్‌లో రాడార్ టెక్నాలజీస్ పై అవగాహన

విశాలాంధ్ర మదనపల్లె: అంగళ్లులోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు అడ్వాన్స్ ఇన్ స్పేస్ రాడార్ టెక్నాలజీస్ పై అవగాహన వర్క్ షాప్ ను ఈనెల 9 వ తేదీన నిర్వహిస్తున్నామని కళాశాల చీఫ్ సైటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్ తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు అయిన ప్రొఫెసర్ జి. విశ్వనాథన్ ఇస్రో రాడార్ డెవలప్మెంట్ యూనిట్, బెంగళూరు, ప్రొఫెసర్ జె. వివేకానందన్, సీనియర్ సైటిస్ట్ యు సి ఎ ఆర్, బౌల్డర్ యూఎస్ఏ ప్రొఫెసర్ ఇయాన్ రీడ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌టిఆర్‌ఏడి ఆస్ట్రేలియా, ప్రొఫెసర్ విజయ భాస్కర్ రావు, డైరెక్టర్, ఎస్‌జిసి, ఎస్‌వియు రాడార్ సెంటర్, తిరుపతి డాక్టర్ ఎం.వెంకట్ రత్నం- గ్రూప్ హెడ్ ఎన్ ఏ ఆర్ ఎల్ ఇండియా, డాక్టర్ వర ప్రసాద్ విశ్రాంతి డైరెక్టర్, షార్, శ్రీహరికోట, డాక్టర్ ఎం. దుర్గారావు రాడార్ గ్రూప్ హెడ్, ఎన్‌ఏఆర్‌ఎల్ డాక్టర్ పి వెంకట రమణ - గ్రూప్ హెడ్, రాడార్ ట్రాకింగ్ సిస్టం, షార్, శ్రీహరికోట మరియు డాక్టర్ వి.రవికిరణ్- ఎన్ఎఆర్ ఎల్ ఇండియా పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ వర్క్ షాప్‌లో భాగంగా మిట్స్ చరిత్రలో మొదటిసారిగా స్టూడెంట్ శాటిలైట్‌ని డిజైన్ చేసి లాంచ్ చేయడానికి కావలసిన టెక్నాలజీ లను ఇందులో చర్చిస్తారని ఆయన తెలిపారు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-చిట్వేలి : రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. పాఠశాల విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిన్న ప్రొద్దుటూరులోని అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ నందు ఉమ్మడి కడప జిల్లాస్థాయి అండర్-14, 17 రగ్బీ పోటీలు నిర్వహించారు. అండర్-17 బాలుర విభాగంలో ఇ.సాయి ప్రతాప్ 10వ.తరగతి, హల్లెలూయ 9వ.తరగతి అదేవిధంగా అండర్ - 14 విభాగంలో ఎం. చరణ్ 9వ.తరగతి, ఎం.మహారాణి 9వ.తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక అయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. కృష్ణమూర్తి ఎంపికైన విద్యార్థులను మెమెంటో, మెడల్ తో అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించడం శుభ పరిణామమన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు డేవిడ్ దేవ ప్రసాద్, జగన్ మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ క్రీడా విభాగాల్లో ఎంపికైన విద్యార్థులు అందరూ ఇదే క్రీడా స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని మన పాఠశాల పేరు దశ - దిశలా విస్తరించేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్, భౌతిశాస్త్ర ఉపాధ్యాయులు బి.దుర్గరాజు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కె.వెంకటసుబ్బయ్య,వృత్తి విద్య ఉపాధ్యాయులు చిన్నబాబు మొదలగు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ - విద్యార్థులను మరియు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.త్వరలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు కర్నూలులో నిర్వహిస్తారని క్రీడాధికారులు తెలిపారు.

అవుట్ సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి:ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఏపీఎండీసీ నందు పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని బుధవారం ఏపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ, ఏపిఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి ఏపిఎండిసి సిపిఓకు నోటీసు ఇచ్చామని మురళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిఎండిసి బ్రాంచి నందు 2008, 2012లో ఇండ్లు భూములు కోల్పోయిన వారికి అవుట్ సోర్సింగ్ ట్రైనీ కార్మికులుగా ఉద్యోగ అవకాశం కల్పించారన్నారు. ఇండ్లు భూములు కోల్పోయిన వారికి రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వకుండా ఔట్సోర్సింగ్ కార్మికులుగా నియమించడం దారుణం అన్నారు.ఎపిఎండిసి సంస్థ నందు 450 మంది రెగ్యులర్ కార్మికులు పనిచేసే వారన్నారు. ఇంత పెద్ద మైనింగ్ నందు 76 మంది రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. సంస్థలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకుపోయిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఏపిఎండిసి అభివృద్ధి కోసం త్యాగం చేసి ఇండ్లు భూములు కోల్పోయిన కుటుంబాలలో ఒకటి ప్లస్ ఒకటి చొప్పున ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ పద్ధతిని రద్దుచేసి ఏపిఎండిసి కార్మికులకు నేరుగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఎఎల్సీ తో జరిపిన చర్చలు విఫలమైన పూర్తి సారాంశాన్ని ట్రిబ్యునల్‌కు పంపించామన్నారు.ట్రిబ్యునల్ నందు వాదన, ప్రతివాదనలు జరిగిన తరువాత 4 సెప్టెంబర్ 2019న మంగంపేట బ్రాంచి నందు పనిచేస్తున్న ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని అవార్డు ఇచ్చిందన్నారు.డిమాండ్స్ పరిష్కరించని పక్షంలో 19 డిశంబర్ 2022న సోమవారం నుండి నిరాహార దీక్షలు చేపడుతామన్నారు.ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు లక్ష్మినారాయణ, దినేష్, హరి, బాలు, విజయ్ కృష్ణ, కృష్ణ చైతన్య,నారదాసు, వెంకటేష్,సలీమ్, రమణారెడ్డి,మనోజ్ తదితరులు సిపిఓ వెంకట రమణ కు నోటీసు ఇచ్చిన వారిలో ఉన్నారు.

సచివాలయం తనిఖీ చేసిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక నేతివారిపల్లి సచివాలయాన్ని ఎంపిడిఓ పద్మ భూషణ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాల యంలో ద్వారా చేసే దరఖాస్తులు త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రతిఒక్కరూ నిర్ణిత సమయనికే విధులకు హాజరు కావాలని వాలంటీర్లు తమ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డి రమణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దవరంలో ఇదేం కర్మ కార్యక్రమం

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో సిద్దవరంలో టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన ఇదేం కర్మ కార్యక్రమం మండల అధ్యక్షుడు జిట్ట వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని పల్లెలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరడం లేదని విద్యుత్ ఛార్జీలు పెంచడం నిత్యావసర వస్తు వుల ధరలు పెంచడం అక్రమ కేసులు పెట్టడం మరియు అధికార పార్టీల ఆగడాలకు అంతు లేకుండా పోయిందని అందు వలన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం పల్లెలో ప్రజలకు చేరడం ద్వారా ప్రజలలో చైతన్యం రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీన సాంబ, మహేశ్వర్, గంగాధర, విశ్వనాథ మరియు టిడిపి కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే :ఆర్.జె.వెంకటేష్



విశాలాంధ్ర - రామసముద్రం : జగన్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలేనని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు. మదనపల్లి నియోజకవర్గం,రామసముద్రం మండలం ఆర్.నడుంపల్లి పంచాయతీ నందు బుధవారం మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యశస్విరాజ్ మండల పరిశీలకు ఆర్.జె.వెంకటేష్,నారాయణరెడ్డి మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ,ప్రశాంతి,పార్టీ ధ్యక్షులు గంగన్న,రమణ,సిద్ధప్ప,వాలెప్ప,శాంతప్ప,నారాయణస్వామి,సీతప్ప,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుండి పెద్దఎత్తున స్పందన వస్తోందన్నారు.ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతో ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేస్తున్నారని ప్రశంసించారు.ఇందులో భాగంగా బొంపల్లిలో డ్రైనేజీ మరియు రోడ్లు లేవందువలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేయగా అప్పటికప్పుడే ఆర్.జె.వెంకటేష్ రామసముద్రం ఎంపీడీవోకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకుని మురుగు నీటిని రోడ్ల మీదకు రాకుండా మళ్లించాలని కోరారు.అందుకు ఎండిఓ సానుకూలంగా స్పందించి వెంటనే పరులు చేస్తారని తెలిపారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్న బీజేపీ

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని,వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేశారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్య నారాయణ మూర్తి ఆరోపించారు. బుధవారం రాయచోటి ప్రీతం పంక్షన్ హాల్లో సీపీఐ అన్నమయ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు అద్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య హాజరైనారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ కరోనా సమయంలో కోట్లాది మంది ఉపాది అవకాశాలు కోల్పోయారని,ఉన్నతమైన చదువులు చదువుకున్న వారు భవన నిర్మాణ కార్మికులుగా మారిపోయారన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను ఊడకొడుతున్నారన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రశ్నిస్తున్న వామపక్ష మేదావులపై, హక్కుల నాయకులను, కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి జైళ్ళుకు పంపుతున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట తప్పను మడమ తిప్పను చెప్పి ఇచ్చిన హామీలు అమలు చయడంలో మాట తప్పాడని ఆరోపించారు.రైతులు ఆత్మ హత్యలు పెరిగిపోతున్నాయని, విద్యారంగ వ్యతిరేక విధానాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నారని తెలిపారు. కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరుతూ డిసెంబర్ 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే పాదయాత్ర ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు శిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సాంబశివ, విశ్వనాథ్ నాయక్, రాధాకృష్ణ,సుమిత్ర, కోటేశ్వరరావు, వెంకటేష్, మనోహర్ రెడ్డి, సుదీర్,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దు

జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ మనబడి నాడు -నేడు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గిరిష కలెక్టరేట్‌లోని మినీవీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెండవ దశ మనబడి నాడు-నేడు పనుల పురోగతిపై ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఏపిఎంలు ఫీల్డ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనబడి నాడు-నేడు పనుల నిర్వహణలో వేగం తగ్గిందని ఇకనుంచి వేగం పెంచాలన్నారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే అక్కడికక్కడే పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా ఒకటి నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థులకు బూట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి విద్యార్థుల పాదాల కొలతలు జాగ్రత్తగా తీసుకుని ఈనెల 12వ తేదీ లోపల జెవికె ఆప్ నందు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష ఈఈ మురళీధర్, ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి శశికళ పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఎర్రచందనం అక్రమ రవాణా జరగకుండా పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎర్ర చందనం కేసులపై రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో ఎస్పీ అధ్యక్షతన నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎర్ర చందనం అక్రమ రవాణా ను అరికట్టుటకు ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులలో చాలా కాలంగా పరారీలో వున్న నిందితులను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. చెక్‌పోస్టులలో వాహన తనిఖీలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఎన్‌బిడబ్ల్యుని సర్కిల్ వైజ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డిఎస్పీ జి.శివభాస్కర్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి సిఐ మరియు రాజంపేట సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

ఎంపీ కి ఘన సన్మానం



విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పంచా యతీ అభి వృద్ధికి సహకరిస్తున్న ఎంపీకి ఘన సన్మానం చేయడం జరిగిందని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామ చంద్రారెడ్డి ముఖ్యంగా పీలేరు ప్రజల సహాయ సహకారా లతో పీలేరు పంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శంగా నెలకొల్పేందుకు తమను పీలేరు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పీలేరు పంచాయతీ అభివృద్ధి కొరకు హబీబ్‌కు పూర్తి సహాయ సహకారాలు అందించుటకు తాము తోడ్పాటు అందిస్తామని ఎంపీ తమకు హామీ ఇచ్చినట్లు చరవాణి ద్వారా విశాలాంధ్రకు తెలిపారు. ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని కలిసిన వారిలో 16వ వార్డు సభ్యులు అభిద్, వైసిపి నాయకులు మునీర్, జిలాని పాల్గొన్నారు.

జయహొ బీసీ మహాసభ

విశాలాంధ్ర-కెవిపల్లి: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జయహొ బీసీ మహాసభకువిజయవంతం అయిందని కెవిపల్లి.మండల వైసీపీ నాయకులు తెలిపారు. కెవిపల్లి మండల ములో ఉన్న బీసీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు బయలుదేరి సభను విజయవంతం చేశామని విశాలాం ధ్రకు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ కులాలకు అభ్యున్నతికి, జగన్మోహన్ రేడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. విజయవాడలోని, ఇందిరా మైదానం గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి చరవాణి ద్వారా విశాలాంధ్రకు తెలిపారు. ఈ కార్యకమంలో మహల్ రాచపల్లి, మంతంపల్లి, చీనేపల్లి యంపిటీసీలు వివిధ పంచాయితీల నుంచి పాల్గొన్నారు.

సుమో- స్కూటర్ ఢీ: వ్యక్తికి తీవ్ర గాయాలు



విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు - చిత్తూర్ 40వ జాతీయ రహదారి లోని రామాపురం మండ లం గంగినేర్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుమో టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొని స్కూటరిస్ట్ బండపల్లి చిన్న నాగన్న తీవ్ర గాయాలు అయినట్లు రామాపురం ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయ బండపల్లి పంచాయతీ కొత్తూరుపల్లికి చెందిన బండపల్లి రెడ్డయ్య. చిన్న నాగన్నలు రెడ్డయ్య కుమార్తె వివాహ పత్రి కలు ఇవ్వడానికి టూవీలర్‌లో గంగనేరుకు వెళ్తుండగా గంగినేర్ క్రాస్ రోడ్డు సమీపంలోకి రాగానే వెనక వస్తున్న పోలీస్ వెహికల్ వేగంగా వచ్చి ఢీకొనడంతో చిన్న నాగన్నకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి రామపురం పోలీసులు చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కలికిరి : రైతు భరోసా కేంద్రాలల్లో రికార్డులు పక్కాగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయా ధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. మంగళ వారం ఆమె మండలంలోని పల్లవోలు, అద్దవారిపల్లి రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్బీకే సిబ్బంది పనితీరు, ఈ పంట రశీదుల పంపిణీ, ఎరువుల రికార్డులు, ఎరువుల నిల్వ తదితర రికార్డులను ఆమె పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలిచ్చారు. ఆమె వెంట ఏఓ మమతారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజా వ్యతిరేక పాలన అందిస్తున్న వైఎస్ఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం మండలంలోని నూలువీడు పంచాయతీ నక్కలవాండ్ల పల్లెలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో బీసీలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్ద చిన్నపరెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి, యోగాంజనేయులు, నూలువీటి వెంకటరమణ, వీరాంజనేయులు,నక్కల పెద్ద రెడ్డప్ప రెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకతకు దర్పణం డిజిటల్ సర్వే

విశాలాంధ్ర-కలకడ : పారదర్శకతకు దర్పం పట్టేవిధంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో డిజిటల్ సర్వే చేస్తున్నట్లు సర్వే అండ్ డెకార్ప్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సి.వి.జయరాజ్ తెలిపారు. మంగళవారం మండలంలోని దేవులపల్లెలో జరుగుతున్న డిజిటల్ సర్వే పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. సాగువివరాలు, ఆన్లైన్ పద్ధతి, పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పూర్తి చేయడం ద్వారా జిల్లాలోని ప్రతి రైతుకు పూర్తి సమాచారంతో కూడిన డిజిటల్ పాస్బుక్ పొందుతారన్నారు. కార్యక్రమంలో డివిజినల్ ఇన్‌స్పెక్టర్ మునుస్వామి, మండల సర్వేయర్ పార్వతి, విలేజ్, సచివాలయ సర్వేయర్, వీఆర్‌ఎలు పాల్గొన్నారు.

రహదారులను బాగుచేయండి



విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని కొర్లకుంట కస్పాలో పారిశుద్యానికి తిలోదకాలు ఇచ్చారని,వెంటనే బురద గుంటలుగా మారిన రహదారులను బాగు చేయాలని మండల తెలుగు యువత అధ్యక్షుడు చిన్నావుల వెంకటరమణారెడ్డి,బండి అనీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వాహనదారులు, పాదాచారులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై డ్రైనేజీ నీరు పొంగు పోరాలుతూ దుర్వాసన వేదజల్లుతున్నా కూడా యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు పూర్తిగా రోడ్డుపై ప్రవహిస్తూ బురద గుంటలను తలపిస్తోం దన్నారు.దీంతో ఆప్రాంతమంతా దోమలకు స్థావరాలుగా మారి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ఆనారోగ్యం పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వ పనితీరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పరిస్థితి తయారయ్యిందని ఎద్దేవా చేశారు.అభివృద్ధి అనే పేరుతో ఆర్భాటాలు తప్ప చేసింది శూన్యం అన్నారు.వెంటనే సంభదిత అధికారులు పంచాయతీ సిబ్బంది స్పందించి కొర్లకుంటలో పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

భారత సైనిక దళాల పథక దినోత్సవం



విశాలాంధ్ర -మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని మిట్స్ ఎన్‌సిసి క్యాడెట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ మాతృభూమి కోసం తన, ధన, మాన, ప్రాణాలను ఫణంగా పెట్టిన వీర జవానులను స్మరించుకున్నారు. దేశంలో ఉన్న ప్రజలందరూ సుఖః సంతోషాలతో జీవిస్తున్నారు అంటే సరిహద్దులలో ఉన్న మన వీర జవానుల యొక్క త్యాగ ఫలితం అన్నారు. ఎన్‌సిసి ద్వారా దేశం కోసం పని చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపును ఇచ్చారు. మిట్స్ ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ మాతృభూమికి కోసం త్యాగ నిరతిని అందించి దేశ ప్రజలందరినీ సుఖశాంతులతో ఉంచిన సైనిక వీర జవానులకు కృతజతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ వీర జవానుల సాహసాన్ని గుర్తుచేసుకొని, మేము కూడా అవకాశం వస్తే దేశ రక్షణలో పాల్గొంటం అని అన్నారు. ఎన్.సి.సి క్యాడెట్స్ కళాశాల లో వీర జవానుల సహాయార్థం విరాళాలను సేకరించారని, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, చిత్తూర్ కు అందజేయడం జరుతుందని వైస్ ప్రిన్సిపాల్ అన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

విశాలాంధ్ర-సంబేపల్లె : హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దజంగంప ల్లెలో మూడు కుటుంబాలకు నిత్యావసర సరు కులను మంగళవారం పంపిణీ చేసినట్లు క్లబ్ వ్యవస్థాపకులు వెంకటరమణ, గౌరవ సలహా దారులు శశిధర్‌లు తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వీరాస్వామి కుటుంబానికి, నాగమణి కుటుంబానికి, వాణి కుటుంబానికి బియ్యం ప్యాకెట్తో పాటు 15 రకాల నిత్యావసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సంతోష్, నాగేశ్వర్, నాగార్జున, జ్యోతిష్య తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు తరలివెళ్లిన బీసీ నేతలు

విశాలాంధ్ర-చిన్నమండెం : విజయవాడలోని మునిసిపల్ స్టేడియం లో బుధవారం జరిగే జయహొ బీసీ సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీసీ నేతలు విజయవాడకు బయలుదేరారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి ఆధ్వర్యంలో బస్సు బయలుదేరి వెళ్లింది. కురబ సంఘం కార్పొరేషన్ డైరె క్టర్ రమణ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, బీసీ నేతలు బయలుదేరి వెళ్లిన వారిలో ఉన్నారు.

క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర-పుల్లంపేట : ఏపీ మోడల్ స్కూల్లో అండర్- 19 స్కూల్ గేమ్స్ క్రికెట్ టీమ్ ఎంపికలు మం గళవారం పూర్తయ్యాయి. ఎంపికలకు ముఖ్య అతిథిగా అండర్-19 స్కూల్ గేమ్స్ సెక్రటరీ శారద హాజరయ్యారు. వ్యాయామ ఉపాధ్యా యులు నీలకంఠ, పద్మ, షరీఫ్‌లు దగ్గర ఉండి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రతిపాదికన జిల్లా జట్టును ఎంపిక చేశామన్నారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్ నుంచి మహిళల విభాగంలో మంజుల, రమ్య, ఉమాదేవి, జ్యోతిలు ఎంపిక య్యారన్నారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-కలికిరి : బీసీ ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని బీసీ ఎం ప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎన్నికైన కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమా వేశం నిర్వహించారు. కలికిరి పట్టణానికి చెందిన కుమార్ యాదవ్క స్థానం లభించింది. సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షు డుగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడంతో ఈ పదవి దక్కిందన్నారు.

నల్లగంగమ్మ ఆలయంలో వేలంపాట

విశాలాంధ్ర-సంబేపల్లె : దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో మంళవారం వేలంపాటను నిర్వ హించినట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ సుధీర్ ఆధ్వర్యంలో జరి గిన వేలం పాటల ద్వారా రూ.6,18,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. టెంకాయలు విక్రయం హక్కు హేమంత్ కుమార్, పూలు, పూలహారాలకు సంబంధించి పార్వతమ్మ, ల్యామినేషన్ ఫోటోలకు సంబంధించి మల్లికా ర్జున, శీతల పానీయాలకు సంబంధించి నాగ భూషణం, తలనీలాలకు రామాంజులు, మాంసం కొట్టు హక్కును చంద్రయ్య రూ. 45 వేలతో పాటలను దక్కించుకున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు సురక్షితం

విశాలాంధ్ర-కలకడ : ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు సురక్షితమని ఎర్రకోటపల్లె వైద్యాధికారి డాక్టర్ జవహర్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్సీలో నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసు పత్రిల్లో సుఖప్రసవం జరిపించే బాధ్యత ఆరో గ్య సిబ్బంది, ఆశావర్కర్లపై ఆశావర్కర్లపై ఉందన్నారు. 2020-21, 2021-22 సంవత్సరంలో పెండిం గ్లో ఉన్న యంఆర్ వ్యాక్సిన్లు కూడావెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుష్టు నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ జయరామయ్య, పీహెచ్ఎన్ సుబ్బరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-ములకలచెరువు: స్థానిక మండల కేంద్రంలో సీపీఐ, బీఎస్పీ నాయకులు మంగళవారం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ప్రసాద్, నరసిం హులు, ఆనంద్, శ్రీరాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అంబేద్కర్

విశాలాంధ్ర- తంబళ్లపల్లె : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఫోర్డు స్వచ్ఛంద సంస్థప్రతినిధి నరసింహులు, హెచ్‌ఎం మొగిలీశ్వరయ్య అన్నారు. ఫోర్డు సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే హరిత సెంటర్‌లో ఎంఆర్‌పీఎస్ నాయకులు వెంకటప్ప, మల్లికార్జున, నాగమల్లయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వీరబల్లి : మండల కేంద్రంలోని షిరీ్ సాయి మందిరంలో బుధ వారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రబాత సేవలతో మొదలుకొని దత్తాత్రేయ స్వామి, సాయిబాబా మూల విరాట్లకు పంచామృత అభిషేకం చేశారు. దేవాలయ ఆవరణం భక్తులతో కిట కిటలాడింది అనంతరం ఆలయ అర్చకులు రాఘవేంద్ర స్వామి సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. భక్తులు కొరకు దీప శ్రీనివాస రెడ్డి దంపతులు, చంద్రమ్మ కుళాయి రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, గాలివీటి మురళీమోహన్ రెడ్డి, గాలివీటి ధర్మారెడ్డి,ఆలయ చైర్మన్ రామకృష్ణమ రాజు, విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి ,మండల నలుమూలల భక్తులు పాల్గొన్నారు.